గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్/ చిట్యాల/ టేకుమట్ల/ గణపురం, జూన్ 24 : ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. చిట్యాల మండలం గిద్దెముత్తారం నుంచి కాల్వపల్లి వరకు రూ.2 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు, మొట్లపల్లిలో రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, మెట్టుపల్లి మీదుగా పరకాల నుంచి జమ్మికుంటకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసు, టేకుమట్ల మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రూ.53.94 లక్షలతో నిర్మించిన తరగతి గదులు, డైనింగ్ హాల్, గర్మిళపల్లిలో వారాంతపు సంత, భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీలో రూ.27.60 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్ (సీఆర్‌సీ) భవనం, గణపురం మండలం మైలారంలో రూ. 50 లక్షలతో మల్లన్న గుడి వరకు నిర్మించిన సీసీ రోడ్డు, రూ.9 లక్షలతో కల్వర్టు, గాంధీ నగర్‌లో రూ.10 లక్షలతో ముదిరాజ్ కులస్తులకు నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో రహదారుల అభివృద్ధి ప్రభుత్వం పాటుపడుతున్నదన్నారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. త్వరలో మహిళలకు నెలకు రూ. 2500 అందించేలా కసరత్తు చేస్తున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తు పనులు మహిళ సంఘాల వీవోల ద్వారానే చేయిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని పేదలకు 3500 ఇందిరమ్మ ఇళ్లను త్వరలో కట్టించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, కౌన్సిలర్లు ముంజాల రవీందర్‌గౌడ్, ముంజంపెల్లి మురళీధర్, చల్ల రేణుక, మున్సిపల్ కమిషనర్, పంచాయతీరాజ్ డీఈలు వెంకటేశ్వర్లు, రవికుమార్, ఏఈ నరిగే తిరుపతి, కాంగ్రెస్ చిట్యాల, టేకుమట్ల మండలాల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కోటగిరి సతీశ్‌గౌడ్, టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్‌గౌడ్, కాల్వపల్లి మాజీ సర్పంచ్ పులి సునీతా అంజిరెడ్డి, గిద్దెముత్తారం మాజీ సర్పంచ్ పొలవేణి పోషాలు, కత్తి సంపత్, కొయ్యల చిరంజీవి, వంగ నరేశ్, గునిగంటి మహేందర్, సరోత్తంరెడ్డి, క్రాంతి, అనిల్, గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, కో ఆప్షన్ సభ్యుడు చోటే మియా, ఎంపీటీసీ మారగాని సరస్వతీ శ్రీనివాస్‌గౌడ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుంకరి సుధాకర్‌రెడ్డి, మండల బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బల్గూరి సరస్వతి, మండల మహిళా అధ్యక్షురాలు దాస్యం వరుణకుమారి, నాయకులు ముత్యాల రాజయ్య, కాలువ రాంరెడ్డి, భూక్యా సమ్మయ్య, స్వామి, సుధాకర్, కృష్ణం రాజు, కస్తూరి కుమారస్వామి, నేరెళ్ల రాజు, మహేశ్, ప్రదీప్ పాల్గొన్నారు.పాల్గొన్నారు.

భూపాలపల్లిలో సీఆర్‌సీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

ఆశ్రయించిన ప్రేమ జంట

ములుగురూరల్, జూన్ 24 : ప్రేమ వివాహం చేసుకున్న తమను కుటుంబ సభ్యుల నుంచి కాపాడాలని ఓ ప్రేమ జంట ములుగు పోలీసులను ఆశ్రయించింది. ఎస్సై-3 లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేసముద్రానికి చెందిన పాల్వాయి కావ్య, ములుగు జిల్లా కేంద్రానికి చెందిన పొనగంటి ముఖేశ్ కొంతకాలంగా ప్రేమించుకున్నారని తెలిపారు. పెళ్లికి పెద్దలు ఒప్పుకోకపోవడంతో ఈ నెల 20న హసన్‌పర్తి ఎర్రగట్టు దేవాలయంలో వివాహం చేసుకున్నారన్నారు. ఇరువురి తల్లిదండ్రులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. అనంతరం ప్రేమికులను సురక్షితంగా పంపించినట్లు తెలిపారు.

ధాన్యం కోతపై అధికారుల విచారణ

- **న్యాయం చేయాలని రైతుల వినతి**

ఏటూరునాగారం, జూన్ 24 : కొనుగోలుకేంద్రాల్లో ధాన్యం కోతపై అధికారులు విచారణ ప్రారంభించారు. నమస్తే తెలంగాణలో వచ్చిన 'తాలు, తేమ పేరుతో కోత' కథనానికి స్పందించిన సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రాంచందర్ స్పందించి సోమవారం బాధిత రైతులను కలిశారు. ఈ సందర్భంగా వారు జరిగిన నష్టాన్ని ఆయనకు వివరించారు. కొంత మందిమి పీఏసీస్ సెంటర్‌లో కూడా విక్రయించామని డీటీ దృష్టికి తీసుకెళ్లారు. తమకు ఎలాంటి సమాచారం లేకుండానే డబ్బులు ఖాతాల్లో జమ చేసేప్పుడు ధాన్యం కోత పెట్టినట్లు తెలిసిందని తెలిపారు. జీసీసీ కార్యాలయానికి వచ్చిన రైతుల నుంచి డీటీ స్టేట్‌మెంట్లు నమోదు చేసుకున్నారు. ఇక కొండగొర్ల చిన్న దుర్గయ్య అనే రైతు తాను 64 క్వింటాళ్ల ధాన్యం అమ్మితే ఏడు క్వింటాళ్లు కోత పెట్టారంటూ వాపోయారు. అనంతరం తమకు న్యాయం చేయాలని కోరుతూ రైతులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ట్రక్ షీట్లను పరిశీలించిన జీసీసీ బ్రాంచి మేనేజర్ దేవ్ రైతులకు జరిగిన నష్టంపై తీవ్రంగా స్పందించారు. మిల్లుల వద్దకు వెళ్లి విచారణ చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వసంత దుర్గరాజు, గోగ మల్లయ్య, సునారికాని ఐలయ్య, సునారికాని భిక్షపతి, జనగరి సదానందం, కొండాయి రాజ సమ్మక్క, కొండగొర్ల చిన్న దుర్గయ్య, కొండాయి సాయికుమార్, అటికె గోపాల్, బిల్ల శ్రీనివాస్, జాడి కృష్ణయ్య, గోగు కనకేశ్ ఉన్నారు.

రైతులను విచారిస్తున్న సివిల్ సప్లై డీటీ రాంచందర్

బోనస్‌పై అనుమానం

ధాన్యం డబ్బుల చెల్లింపులు నేరుగా కాకుండా ఇతరుల ఖాతాల నుంచి జమకావడంపై ప్రభుత్వం ఇస్తామన్న బోనస్ తమకు వచ్చేనా అనే అనుమానం వ్యక్తం చేశారు. తమ పేర్లు ప్రభుత్వం దృష్టిలోఉన్నాయాఅని రైతులు ప్రశ్నిస్తున్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

రాంపతి, జిల్లా పౌర సరఫరాల అధికారి

కేంద్రాల్లో ధాన్యం కోతలపై జీసీసీ బ్రాంచి మేనేజర్, సివిల్ సప్లై డీటీలు స్వయంగా విచారణ చేస్తున్నరు. రైతుల నుంచి వాంగ్మూలను తీసుకొని పూర్తి విచారిస్తాం. పూర్తి నివేదిక అందించిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

పోస్టుల భర్తీకి దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, జూన్ 24 : తెలంగాణ మైనారిటీ భూపాలపల్లి బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి శైలజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాటనీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితము పోస్టులు, నాన్ టీచింగ్ డీఈవో పోస్టు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. 29న జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

విద్యుత్ ప్రజావాణికి స్పందన కరువు

మహదేవపూర్, జూన్ 24 : మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ప్రజలు, రైతుల నుంచి స్పందన కరువైంది. వినియోగదారుల నుంచి ఎలాంటి వినతులు రాలేదని విద్యుత్ శాఖ మండల అధికారి శ్రీకాంత్ తెలిపారు. విద్యుత్ ప్రజావాణిపై అధికారులు సరైన ప్రచారం, అవగాహన కల్పించకపోవడంతోనే స్పందన కరువైందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

IN THE COURT OF THE M.A C.T. DIST- JUDGE AT HANAMKONDA
O.P.No. 261/2023

Between:
Jejjari. Akhil ... Petitioner
And
1) Badavath Laxman @Lakshman
2) Jannu Venkatesh
3) The ICICI Lombard General Insurance Co Ltd. rep by Branch Manager, Hanamkonda. ... Respondents

NOTICE

TO
R-1 Badavath Laxman@Lakshman S/o Srinivas, age: Major, Occ: Driver of the crime Vehicle R/o Kamalapuram Mangapet Mandal Mulugu Dist.
Whereas the above named petitioner filed the above claim petition seeking compensation of Rs. 2,00,000/- against you and others. Though summons were sent several times they were returned as unserved as you are evading service of summons. There fore you are here by summond to appear before the above court either person or through authorised pleader on 26.07.2024 at 10.30 a.m. to answer the O.P claim. Take notice that if you fail to appear before the above court on the above date the case will be heard and decide exparte.
(By order of the Court)
Sd/- Pingili Sanjeeva Reddy, Advocate.
Hanamkonda

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జూన్ 24 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో కలిసి ఆయన ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు చెప్పారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుంచి జిల్లాకు వచ్చిన దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు జిల్లా స్థాయిలో నిర్వహించనున్న ఎంపిక పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. 28న అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు 96180 22096, 83285 7765 2 నంబర్లను సంప్రదించాలని సూచించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సీహెచ్ రఘు, రాంకుమార్ పాల్గొన్నారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

సమస్యలు త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్ దివాకర

ములుగురూరల్: ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ టీఎస్ దివాకర ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ వర్గాలకు చెందిన ప్రజల నుంచి ఆయన 45 దరఖాస్తులను అడిషనల్ కలెక్టర్లు శ్రీజ, మహేందర్‌జీతో కలిసి తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల్లో చర్యలు చేపట్టాలి

ఏటూరునాగారం, జూన్ 24 : మండలంలోని వరద ముంపు గ్రామాల్లో సత్వర చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి, ఐటీడీఏ ఏపీవో వసంతరావు ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వరద ముంపు గ్రామాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎంపీవో కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఏటూరునాగారం నుంచి రామన్నగూడెం కరకట్ట వెంట వెయ్యి ఇసుక బస్తాలు సిద్ధం చేసి రెడీగా పెట్టాలని, మిగతా గ్రామాల్లో రెండు వందల చొప్పున బస్తాలు మంగళవారం సాయంత్రం నాటికి సిద్ధం చేయాలన్నారు. పంచాయతీల వారీగా ఎడ్యుకేషన్, హెల్త్, స్కిల్ డెవలప్‌మెంట్, అగ్రికల్చర్, అంగన్‌వాడీ, వెటర్నరీ, ఫిషరీస్ వివరాలు సమర్పించాలని మండలస్థాయి అధికారులను ఆదేశించారు. జంపన్నవాగు పరిధిలోని ముంపు గ్రామాల్లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అధికారులు సమన్వయంతో పని చేసి వరదలను ఎదుర్కుంటూ ముంపు ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో వైద్యులు సుమలత, అభినవ్, సీడీపీవో హేమలత పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు, నిందితుడిని అరెస్టు చూపిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్‌రావు

అంబర్, గుట్కా విక్రయిస్తే కఠిన చర్యలు

ములుగు, జూన్ 24 (నమస్తే తెలంగాణ) : గుట్కా, అంబర్ ప్యాకెట్ లాంటి మాదకద్రవ్యాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై సీహెచ్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం రాత్రి ఆయన ములుగు జిల్లా కేంద్రంలోని న్యూ సాంబశివ కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ షాపులో దాడులు చేసి రూ.1.78 లక్షల విలువైన అంబర్, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని నిందితుడు నూక శివ శంకర్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అనార్ అంబర్ ప్యాకెట్లు రూ.1,01,250, జెకె జర్దా రూ.24,000, ఆర్‌ఆర్ గుట్కా రూ.19,800, అంబర్ రూ.22,400 విలువ చేసే నాలుగు రకాల గుట్కాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ సుమారు రూ.1,78,250 ఉంటుందని ఎస్సై తెలిపారు.

గిరిజన దర్బార్‌లో వినతులు వెల్లువ

ఏటూరునాగారం, జూన్ 24: ఐటీడీఏలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎంతో మంది గిరిజనులు పాల్గొని తమ వినతులను పీవో చిత్ర మిశ్రాకు అందజేశారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముస్మీ గ్రామంలో ఐదు సీసీ రోడ్లు, చెరువుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని బానోత్ దేవేందర్ వినతిపత్రం అందజేశారు. వాజేడు మండలం గుమ్మడి దొడ్డి గ్రామానికి చెందిన పాయం గౌరమ్మ, బొమ్మనపల్లికి చెందిన తాటి బాబురావు పట్టా దారు పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు. పాఠశాలల్లో తమ పిల్లలకు అడ్మిషన్లు ఇప్పించాలని పలువురు వినతిపత్రాలు అందజేశారు. దర్బార్‌లో డీడీ పోచం, ఏవో దామోదర్ స్వామి, డిప్యూటీ తహసీల్దార్లు వెంకన్న, అనిల్ పాల్గొన్నారు.

భర్త వేధింపుల వల్లే శ్రావణి ఆత్మహత్య

గణపురం, జూన్ 24: మండలంలోని కర్కపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రావణి మృతికి భర్తే కారణమని పోలీసుల విచారణలో తేలడంతో నరేశ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి సోమవారం తెలిపారు. శ్రావణి రెండు నెలల క్రితం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పిల్లల పోషణ, ఉద్యోగ ఒత్తిడికి గురైందని పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం శ్రావణి తండ్రి అల్లుడు నరేశ్‌పై అనుమానంతో పోలీసులకు మరో ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపారు. నరేష్ వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడిందని విచారణలో తేలడంతో ఐపీసీ 306 సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై చెప్పారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ములుగురూరల్, జూన్ 24 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య సూచించారు. సోమవారం వైద్యాధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విస్తృతంగా వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. జిల్లాలో ఏ ఒక్కరూ కూడా వైద్య సేవలు అందకుండా మృతి చెందారనే వార్తలు రాకుండా నాణ్యమైన సేవలను అందించాలన్నారు. వైద్యులు, సిబ్బంది తాము పనిచేసే ప్రాంతాల్లో ఉంటూ సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రోగ్రాం అధికారులు రవీందర్‌నాయక్, డాక్టర్లు పవణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీలో ప్రథమ స్థానం

ములుగురూరల్, జూన్ 24 : తెలంగాణ ఇంటర్ బోర్డ్ అధికారులు సోమవారం విడుదల చేసిన అడ్వాన్స్ సప్లిమెంట్ పరీక్ష ఫలితాల్లో ములుగు జిల్లా విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచారని జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారులు వెంకటేశ్వర్లు తెలిపారు. బోర్డు ఆధ్వర్యంలో మేలో నిర్వహించిన పరీక్షలో ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 741 మంది పరీక్షకు హాజరై 632 మంది ఉత్తీర్ణులై 85.29 శాతంతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరంలో 232 మంది పరీక్షకు హాజరై 189 మంది ఉత్తీర్ణులై 81.49 శాతంతో రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచారన్నారు. విద్యార్థులు రీవెరిఫికేషన్ రూ. 600, రీకౌంటింగ్ కోసం రూ.100 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

మెగా డీఎస్సీని ప్రకటించాలని నిరసన

ములుగురూరల్, జూన్ 24 : కాంగ్రెస్ ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం.. 25 వేల పోస్టులతో రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీని నిర్వహించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం వద్ద నిరుద్యోగులు సోమవారం ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన 5089 పోస్టులను రద్దు చేసి, ఫిబ్రవరిలో కాంగ్రెస్ ప్రభుత్వం 11062 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. అప్లికేషన్ చివరి తేదీ నుంచి డీఎస్సీ పరీక్షలకు కనీసం 45 రోజుల సమయం ఇవ్వాలని వారు పేర్కొన్నారు. డీఈడీ, బీఈడీ ములుగు జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇర్ఫాన్, ఉపాధ్యక్షుడు కృష్ణవంశీ, కార్యవర్గ సభ్యులు రమేశ్, పోరిక అశోక్, తండా రమ్య, అయేషా, అఖిల్, ప్రశాంత్, శ్రీను, శశి ఉన్నారు.

ఒకరిపై అట్రాసిటీ కేసు నమోదు

ఏటూరునాగారం, జూన్ 24 : మండలంలోని శివ్వాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి శ్రీరాములుపై అట్రాసిటీ కేసు నమోదుచేసినట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గిరిజనుడు పూనెం బొందయ్య, సింగిరెడ్డి శ్రీరాములు మధ్య పాత కక్ష్యలతో గొడవపడినట్లు తెలిపారు. బొందయ్యను శ్రీరాములు తిట్టడంతో పాటు కర్రతో కొట్టినట్లు తెలిపారు. దీంతో బొందయ్య తనను కులం పేరు తో దూషించి కొట్టినట్లు చేసిన ఫిర్యాదు మేరకు శ్రీరాములుపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా శ్రీరాములు భార్యను బొందయ్య తిట్టడంతో అతనిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

కృష్ణ కాలనీ, జూన్ 24 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు.

తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి-జ్యోతి దంపతులు

అంకితభావంతో పనిచేయాలి

భూపాలపల్లి రూరల్, జూన్ 24 : తల్లిదండ్రుల త్యాగాలు వృథా కాకుండా క్రమశిక్షణతో పనిచేయాలని భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. సోమవారం సింగరేణి సంస్థలో నూతనంగా చేరిన 41 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులను జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్ తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసి రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలన్నారు. ఏజీఎం జ్యోతి, డీజీఎం అజ్మీరా తుకారాం, డీవైపీఎంలు రాజు, శ్యామ్ ప్రసాద్, ఏవో మానిక, యూనియన్ నాయకులు మోటపలుకుల రమేశ్, జోగు బుచ్చయ్య పాల్గొన్నారు.

అధికారుల క్షేత్ర పరిశీలన

మహదేవపూర్,జూన్ 24 : చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా మండలకేంద్రంలోని ఎర్ర చెరువు సామర్థ్యం పెంపుతో ఎగువన కోల్పోతున్న రైతుల భూములపై అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన ప్రారంభించారు. చెరువు సామర్థ్యం గతంలో 0.011 నుంచి ప్రస్తుతం 0.044 టీఎంసీలకు పెంచడంతో 20 మంది రైతులు భూములను కోల్పోవాల్సి రావడంతో ఇటీవల బాధితులు ఆందోళన బాటపట్టారు. రైతుల బాధలు, సమస్యలపై 'నమస్తే తెలంగాణ'లో వరుస కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే.. దీంతో సోమవారం రెవెన్యూ, ఇరిగేషన్, అటవీశాఖ అధికారుల సమక్షంలో వాస్తవ పరిస్థితులను అంచనా వేసేందుకు అధికారులు భూములపై ఆరా తీశారు. ఇరిగేషన్ డీఈ పరశురామ్‌గౌడ్, ఎఫ్ఆర్‌వో కమళ, ఇరిగేషన్ ఏఈలు రాంబాబు, శ్రీనివాస్, డీటీ కృష్ణ, సర్వేయర్ రమేశ్, బీట్ అధికారులు, ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రోత్సాహక రాయితీ నిధులు విడుదల

భూపాలపల్లి రూరల్, జూన్ 24: జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులకు రెండో సంవత్సరం తోటల యాజమాన్యం, అంతర పంటల సాగు కోసం రూ.73,42,860 రైతులకు ప్రోత్సాహక రాయితీ నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి డీ సంజీవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 572 మంది రైతులకు ఎకరానికి అంతర పంటల సాగు కోసం రూ.2100, యాజమాన్యం కోసం రూ.2100 నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. వారం రోజుల్లోపు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు చెప్పారు. చిట్యాల మండలం నైన్‌పాకలో అయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు రహదారుల నిర్మాణం, కరెంట్ సౌకర్యం, నీటి కోసం బావుల తవ్వకం పూర్తయిందన్నారు. 2025 జూన్ నాటికి ఫ్యాక్టరీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అయిల్‌పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు ముందుకు రావాలన్నారు. వివరాలకు 89777 14064 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ 28న ధర్నా

సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు

కృష్ణ కాలనీ, జూన్ 24 : బీజేపీ ప్రభుత్వం దేశంలోని బొగ్గు గనులను వేలం వేయడాన్ని నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో 28న ధర్నా చేపట్టనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు తెలిపారు. సోమవారం ధర్నాకు సంబంధించని కరపత్రాలను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బొగ్గు గనుల వేలం ఆపాలని, సింగరేణికి నేరుగా బొగ్గు బ్లాకులను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలం పాటను ప్రారంభించడం అన్యాయమన్నారు. దేశవ్యాప్తంగా 61 బొగ్గు బ్లాక్‌లను వేలం వేశారని, క్రమంగా సింగరేణి సంస్థ బలహీనపడి ప్రజలు, బొగ్గు గని కార్మికులు అన్యాయానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. భారీ ధర్నాలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు గడప శేఖర్, కిరణ్, లక్ష్మయ్య, మహేందర్, విజయలక్ష్మి, రజిని, ఉషారాణి, సారమ్మ, రజాక్, సోమయ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

మల్హార్, జూన్ 24 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎంపీపీ మలహాల్‌రావు అన్నారు. సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఎంపీపీ మాట్లాడారు. వర్షాకాలంలో డెంగీ, మలేరియా, సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించాలన్నారు. మంచి నీటి బోర్లను ప్రధాన రహదారులకు దూరంగా వేయాలన్నారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులపై ఉందన్నారు. సమావేశంలో జడ్పీటీసీ ఐత కోమలా రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ బడితల స్వరూపా రాజయ్య, తాడిచర్ల ఎంపీటీసీ-2 మల్క కవిత, కో ఆప్షన్ సభ్యుడు ఆయ్యూబ్‌ఖాన్, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల